




మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు :మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ,కోటి సంతకాల సేకరణ, గ్రామ కమిటీల ఏర్పాటు గురించి కార్యక్రమం కోవూరు పంచాయతీలో గురువారం జరిగింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను ప్రారంభించి సంతకాలు సేకరించారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, సీనియర్ నాయకులు మరియు కోవూరు గ్రామ సర్పంచ్ ఆవుల మాధవరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:నెల్లూరులోని మూడవ డివిజన్ లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా నెల్లూరు పట్టణ నియోజకవర్గంలో ఆ డివిజన్ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'మొంథా' నష్టం రూ.101 కోట్లు..!

బంగాళఖాతంలో ఏర్పడ్డ మొంథా తుపాన్ నాలుగు రోజులు జిల్లా వాసులను వణికించింది. తుపాన్ ముప్పు తప్పినా భారీ వర్షాలకు జిల్లాలో నష్టం జరిగింది. కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం నష్టం అంచనా వేశారు. ఒక్క ఇరిగేషన్ శాఖకే సుమారు రూ.67.33 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా తయారు చేశారు. వ్యవసాయం, మున్సిపాలిటీలు, అర్అండ్‌బి, శాఖలకు పాక్షికంగా నష్టం జరిగినట్లు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు.

- ◆ఒక్క ఇరిగేషన్‌కే రూ.67.33 కోట్లు
- ◆రోడ్లకు రూ.24.64 కోట్లు
- ◆ప్రభుత్వానికి కలెక్టర్ నివేదిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మొంథా తుపాన్ కారణంగా వచ్చిన వర్షాలకు జిల్లాలో సుమారు రూ. 101 కోట్లు నష్టం జరిగినట్లు జిల్లా అధికార యంత్రాంగం నివేదిక సిద్ధం చేసింది. వివిధ శాఖలు తయారు చేసిన నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే వరి కోతలు ముగియడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కొద్ది పాటి నష్టం జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. జిల్లాలోని 26 మండలాలు తుపాన్ బారినపడ్డాయి. 108 గ్రామాల్లో నష్టం జరిగింది. సుమారు 10,623 మంది ప్రజలు నష్టపోయారు. వ్యవసాయ రంగంలో 1360 హెక్టార్ల పంట నష్టం జరిగింది. కోత దశలో ఉన్న ఒకటి, రెండు మండలాల్లో నీట మునిగింది. 36 ఇళ్లు డ్యామేజ్ అయ్యాయి. 26 ఇళ్లు పాక్షికంగా నష్టం జరిగింది. ఒకరు మృతి చెందారు. 117 క్యాంపులు నిర్వహించి, 8,930 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 13,904 మందికి భోజన సదు పాయం కల్పించారు. 24 పెద్ద పశువులు, 7 చిన్నవి, మరో 600 నష్టం జరిగాయి. సుమారు 9.87 లక్షలు నష్టం జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఆర్అండ్‌బి శాఖకు 31 రోడ్లు, 462 కిలో మీటర్లు దూరంలో దెబ్బతిన్నాయి. సుమారు రూ.22 కోట్లా 87 లక్షలు నష్టం జరిగినట్లు తెలిసింది. పంచాయతీరాజ్ రోడ్లు 65 చోట్ల, 290 కిలో మీటర్లు దెబ్బతిన్నాయి. సుమారు రూ.1.77 కోట్లు నష్టం జరిగినట్లు సమాచారం. నాలుగు మున్సిపాలిటీల్లో 21.3 కిలో మీటర్లు రోడ్లు, డ్రైయిన్లు సుమారు రూ.8.95 కోట్లు నష్టం జరిగింది. జిల్లాలో ఇరిగేషన్ చెరువుల, ఇతర విభాగాలు భారీగా నష్టం జరిగింది. సుమారు 895 పనులకు సుమారు రూ.67.33 కోట్లు నష్టం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు 33 కెవి ఫీడర్స్ 2, 11 కెవి ఫీడర్స్ 53, 11 కెవి పోల్స్ 83, ఎల్‌టి పోల్స్ 75 సుమారు రూ.18 లక్షల మేరకు నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. మొత్తం నివేదకను ప్రభుత్వానికి పంపారు. గాలి లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అధికారులు తెలిపారు.



పేదల ఇళ్లలో చేరిన వర్షపు నీరు

సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కరువు..

- ❍ఏళ్ల తరబడి బయట నుంచే తాగునీరు వినియోగం
- ❍దుర్గంధం వెదజల్లుతున్న మరుగుదొడ్లు
- ❍అపరిశుభ్రంగా భోజనశాల



కొండాయపాలెం వద్దనున్న బాలుర వసతి గృహం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నెల్లూరు కొండాయపాలెం గేట్ సమీపంలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. ఆ వసతి గృహంలో సుమారు 50 మంది కళాశాల విద్యార్థులు ఆశ్రమం పొందుతున్నారు. ఆ విద్యార్థులు ఇంటర్, డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తూ, ఆ సంక్షేమ వసతి గృహంలో ఆశ్రమం పొందుతున్నారు. గతంలో విద్యార్థులకు తగ్గట్టు తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్థానపు గదులు అధికారులు ఏర్పాటు చేశారు. వసతి గృహాన్ని పర్యవేక్షణ లోపం కారణంగా, అక్కడ అపరిశుభ్రంగా మారింది. సుమారు గత నాలుగు సంవత్సరాల నుంచి తాగునీరు విద్యార్థులు వినియోగించుకునేందుకు, బయట నుంచి కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోతున్నారు. భోజనం చేసే భోజనశాల దుర్గంధం వెదజల్లుతూ అపరిశుభ్రంగా తయారైంది. ఆ భోజన శాలలో కుళాయిల వద్ద పాచిపట్టి, బురదతో ఆ గది దుర్గంధ భరితంగా తయారైంది. ముఖ్యంగా స్థానపు గదులు, మరుగుదొడ్లు విద్యార్థులు వినియోగించుకునేందుకు, ముక్కు మూసుకొని వినియోగించుకోవాల్సిందే. అంతటి అపరిశుభ్రంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు ఉన్నాయి. గత్యంతరం లేని పరిస్థితులలో విద్యార్థులు ఆ స్థానపు గదులను, మరుగుదొడ్లనే వినియోగిస్తున్నారు. ఆ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహంలో మౌలిక వసతులు కరువయ్యాయని, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వసతి గృహం పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హాస్టల్లో పాచిపట్టి ఉన్న పరిసరాలు

మెరుగైన వసతులు కల్పించాలి

కొండాయపాలెం గేటు సమీపంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లో పేద, మధ్యతరగతి విద్యార్థులు వసతి పొందుతున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించాలి. మరుగుదొడ్లు, స్థానపు గదులు, భోజనశాల తీవ్ర పారిశుద్ధ్య లోపం ఏర్పడింది. విద్యార్థులకు తాగునీరు సౌకర్యం కల్పించాలి. మెరుగైన వసతులతో పాటు, పారిశుధ్య లోపం లేకుండా పర్యవేక్షించి, విద్యార్థులకు తాగునీరు సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలి. మెరుగైన వసతులతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.

-సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య

అక్రమ నిర్మాణాలు తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ బి.వి నగర్ ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించారు. నిర్మాణంలో భవన అనుమ తులను పరిశీలించారు. భవనానికి సంబంధించి అసెస్మెంట్ డిమాండ్ తనిఖీ చేసి కొలతలను వేసి పరిశీలించారు. ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తు పనులను కమిషనర్ ఆపివేయించారు. నోటీసులు జారీ చేయాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఆదేశించారు. ఇస్కాన్ సిటీ ప్రాంతంలోని కాలువ గట్టుపై ఏర్పాటు చేసిన దుకాణాలు, ఇళ్లను తొలగించి కాలువ ఆక్రమణలకు గురవకుండా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

సంగం బ్యారేజీకి తప్పిన పెను ప్రమాదం..!




కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్‌పి అజిత పర్యవేక్షిస్తున్న దృశ్యం

- ❍30 టన్నుల పడవ రాక
- ❍భారీ సిబ్బందితో తొలగించిన అధికారులు
- ❍ప్రాజెక్టు సురక్షితం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మొంథా తుపాన్ నాలుగు రోజులు జిల్లా ప్రజలను వణికించింది. ప్రాజెక్టు పై భాగంలో ఒడ్డున నిలిపిన మూడు భారీ పడవలు వరద ఉధృతికి పెన్నానదిలో కొట్టుకొచ్చాయి. ఇందులో రెండు పడవులను పట్టుకున్నారు. సుమారు 30 టన్నులు బరువు కలిగిన పడవ గురువారం సంగం బ్యారేజీ వద్దకు కొట్టుకొచ్చింది. పడవ బ్యారేజికి ఎగువన 400 మీటర్ల దూరంలో పాత ఆనకట్ట క్రెస్ట్ అడ్డుకోవడంతో నిలిచిపోయింది. ఈ విషయాన్ని స్థానికులు, అధికారులు కలెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తీసుకెళ్లారు. ఎస్‌పి అజితాతో కలిసి సంగం బ్యారేజీ వద్దకు వచ్చిన ఆయన సమర్ధవంతంగా దీనిని పక్కకు తీశారు, సంగం బ్యారేజీకి ఇటీవల నూతనంగా నిర్మించారు. 85 గేట్లతో ఉంది. గతంలో వారది ఉండగా ఏ వస్తువులు వచ్చినా సముద్రంలో కలిసిపోయేవి. ఈ పడవ బలంగా వచ్చిన ప్రాజెక్టును ఢీకొడితే గేట్లు ఇరిగిపోయి ప్రాజెక్టు కొట్టుకుపోయే అవకాశం ఉంది. కలెక్టర్ ఇప్పటికే జిల్లాలో ఉన్న 30 మంది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సంగం పిలిపించారు. 100 మంది పోలీసుల సిబ్బందితోపాటు, కృష్ణపట్నం పోర్టు గస్తీ టీమ్, ఫైర్, ఇరిగేషన్ అధికారులు అక్కడకు చేరుకున్నారు. కలెక్టర్, ఎస్‌పి ఆదేశాలతో సిబ్బంది పనిచేశారు. బ్యారేజీకి నష్టం జరగకుండా ఎలా ఒడ్డుకు చేర్చాలో చెప్పడంతో పోలీసులు, ఇతర సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారు. జెసిబిని ఉపయోగించారు. ప్రస్తుతం సంగం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కుల నీరు పెన్నాకు వెళు తోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పడవను ఒడ్డుకు చేర్చారు. ఒక వేళ ప్రాజెక్టుకు ప్రమాదం జరిగి ఉంటే గేట్లు దెబ్బతిని ప్రాజెక్టులోని నీరు సముద్రంలో కలిసేవి. పొదలకూరు, సంగం, గ్రామాల మధ్యరాకపోకలు తెగిపోయేవి. ఈ ప్రాజెక్టు కింద ఉన్న సుమారు 3,85,000 ఎకరాలు సాగుకు ఈ ఏడాది నష్టం జరిగేది. కలెక్టర్ సమయస్ఫూర్తి, సమర్ధ నిర్ణయాలతో ఎటువంటి ప్రమాదం లేకుండా సంగం బ్యారేజీని, తద్వారా ప్రజలను కాపాడారని సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి జిల్లా ప్రజలందరి తరపున కలెక్టర్ హిమాన్షు శుక్లాకు అభినందనలు తెలియజేశారు.



పడవను తొలగిస్తున్న సిబ్బంది

తుపాన్ బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు మండలంలో తుపాన్ వల్ల పనులు కోల్పోయిన పేదవాళ్లందరికీ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడంతోపాటు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. గురువారం మండలంలో మొంథా తుఫాను బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు.తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ మాట్లాడారు. రూరల్ మండలంలో గత ఐదు రోజులుగా మొంథా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని పేద ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రాలేని పరిస్థితి వచ్చిందన్నారు. అనేక ఇళ్లలోకి నీళ్లు రావడంతో సర్వస్వం కోల్పోయారని, పనులు లేక ఆర్థికంగా చితికిపోయారన్నారు. ఇప్పటికీ కొంత మంది నిరాశ్రయులు కందమూరు, పొట్టేపాళెం ప్రాంతంలోని పునరావాస కేంద్రాలల్లో ఉన్నారన్నారు. వీరందరికీ 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకమ్మరాజు,ఎం పుల్లయ్య,సిపిఎం రూరల్ మండలం కమిటీ సభ్యులు అట్లా.అనిల్,పాదర్తి. మస్తానయ్య, పర్చూరు.ప్రభాకర్,శ్రీపతి.వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటపూడి.సుబ్రహ్మణ్యం రాపూర్.రమేష్, బట్ట.పెద్దబ్బయ్య, గండవరపు.విజయ్ ఉన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

టిడ్కో గృహాలు కేటాయింపు

నెల్లూరు కార్పొరేషన్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు గృహాల కేటాయింపు జరిగినప్పటికీ నిర్మాణాలు పూర్తికాలేదు. దీంతో కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు నిరుపేదలు, దివ్యాంగులు, వద్ధాప్య దశలో ఉన్న 12 మందికి తాత్కాలిక ప్రాతిపదికన గృహాలను కేటాయిస్తూ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. మొత్తం 12 మందికి తాత్కాలిక నివాస ఉత్తర్వులను కమిషనర్ అందజేశారు. హౌసింగ్ విభాగం సూపరింటెండెంట్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గుడ్లూరు మెయిన్ బజార్లో ఉన్న వస్త్ర వ్యాపారి అమరా మాల్యాద్రి దుప్పట్లు ,కండువాలు గురువారం పంపిణీ చేశారు వేకువ జామునే పారిశుధ్య కార్మికులకు చలి నుంచి రక్షణ కల్పించేందుకుపారిశుధ్య కార్మికులకు వాటిని అందజేశారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరినాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి గురువారం మొంథా తుపాన్ తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ భారీ తుపాన్ సంభవించినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలతో ఎక్కువ మొత్తంలో నష్టం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, తహసిల్దార్ లావణ్య, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు. తుఫాన్ కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు ప్రవేశించి, పనులకు వెళ్లలేని పేదలకు ఎంఎల్ఎ ఇంటూరి సూచనతో వారి క్లాస్మేట్స్ సుమారు 100కు పైగా పేద కుటుంబాలకు కూరగాయలు గురువారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా కూరగాయలు పంపిణీ చేశారు

నెల్లూరు అర్బన్: తుపాన్ వల్ల నిరాశ్రయులైన ప్రజలకు అండగా నిలిచేందుకు వైసిపి సిటీ ఇన్‌ఛార్జి ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురువారం నిత్యవసర సరుకులు భోజన ప్యాకెట్లు అందజేశారు. నెల్లూరు 53వ డివిజన్ వెంకటేశ్వర్లు గిరిజన కాలనీలో ఆ డివిజన్ ఇంచార్జ వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ పరంధామయ్య పాల్గొన్నారు.

ఉలవపాడు : వర్షాలకు నీట మునిగిన కోటిరెడ్డి గుంట గిరిజన కాలనీ కి చెందిన 43 మందికి కుటుంబాలకు ఎంఎల్ఎ ఇంటూరి. నాగేశ్వరావు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తహశీల్దార్ టి. శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారావు ఉన్నారు.

2న అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ రహదారి నుంచి చిల్డ్రన్స్ పార్క్ మార్గం నుంచి నగరంలోకి ప్రవేశించే చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అండర్ పాస్ బ్రిడ్జి సాదన కమిటీ డిమాండ్ చేసింది. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న దశల వారీ కార్యక్రమాల రూపకల్పనకు, ప్రణాళిక రూపొందించేందుకు, భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమాల వ్యూహరచనకు నవంబరు 2వ తేదిన అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ కమిటీ కో కన్వీనర్ కాయంబు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఈ కమిటీ సభ్యులు కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలను ఆహ్వానించారు. అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పార్టీలకు అతీతంగా ప్రజలు, మేధావులు పాల్గొని తమ సమస్య పరిష్కారానికి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి, తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఎటువంటి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి వత్తిడి తీసుకురావాలన్న అంశాలపై సలహాలు, సూచనలు కమిటీకి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. టి.గురుబ్రహ్మం, జె.సుధాకర్, సి.శ్రీనివాసులు, బాస్కర్‌రెడ్డి, ఎం.శివకుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పోర్టు తరలిస్తే ప్రజా ఉద్యమం : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు

విభజన హామీల్లో భాగంగా రామాయపట్నం దగ్గర నిర్మించాల్సిన పోర్టును దుగ్గరాజు పట్నం తరలించే ప్రయత్నం విరమించుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని సిపిఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ రామాయపట్నంలోనే బారీ ఓడరేవు నిర్మాణం చేపడతామని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు నాయకుల ఒత్తిడితో భారీ నౌకా నిర్మాణ కేంద్రం దుగ్గరాజు పట్టణంలో నిర్మించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అదే జరిగితే ప్రజా ఉద్యమం తప్పదన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపితే రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలోకి వెళుతుందన్న ఆలోచనతో నెల్లూరు నేతలు కందుకూరు ప్రకాశం లో కలిపేందుకు వ్యతిరేకిస్తున్నారన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకపోతే ప్రజాగ్రహం తప్పదన్నారు.ఇటీవల .ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందిన ఎస్టీయూ రాష్ట్ర నేత వై అశోక్ బాబు మతికి సమావేశం సంతాపం తెలిపింది. ఎర్రం శెట్టి ఆనందమోహన్, చంద్రమోహన్, నత్త రామారావు, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ ,ఉప్పుటూరు మాధవరావు, నరసయ్య, కోటేశ్వరరావు, బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రావుల లక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :కమ్యూనిస్టు భావజాలంతో భర్త అడుగుజాడల్లో నడుస్తూ తాను ఉన్నంతవరకు అదే బాటలో నడిచిన రావుల లక్ష్మి చిరస్మరణీయురాలని మాజీ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి న్యాయవాది కాట్రగడ్డ అరుణ అన్నారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య సతీమణి రావుల లక్ష్మి 15వ వర్ధంతి గురువారం వెంకయ్య నివాసంలో జరిగింది. అరుణ మాట్లాడుతూ వెంకయ్య కందుకూరు నుండి ఢిల్లీ స్థాయి వరకు నేతగా ఎదగటానికి వెనుక ఉండి నడిపించిన వ్యక్తి లక్ష్మి అని గుర్తు చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు ప్రకాష్ రావు, సిపిఐ జిల్లా నాయకులు తూరి ప్రకాష్ రావు, కరవది సుబ్బారావు, సీనియర్ ఒలేటి రాఘవులు భార్య కోటేశ్వరమ్మ ,కందుకూరు సిపిఐ నాయకులు బి సురేష్ బాబు, ఆనందమోహన్ ,చంద్రమోహన్, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ ,దుర్గాప్రసాద్ ,నత్త రామారావు ఉన్నారు.



రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెద్దపవని భలే రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఇటీవల ఒంగోలులో జరిగిన జిల్లాస్థాయి ఫుట్ బాల్ స్కూల్ గేమ్స్ సెలక్షన్ లో విద్యార్థులు హైస్కూల్ కు చెందిన ఎనిమిది మంది బాల బాలికలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఆ విద్యార్థుల వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ వెల్లడించారు.

దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పారా మెడికల్ రెండో దశ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి అర్హత, ఆసక్తి కలగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను నవంబరు 7వ తేది లోగా కాలేజీ నందు స్వయంగా రూ.100/- చెల్లించి, ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు పని దినాల్లో ప్రిన్సిపాల్, ఏసిఎస్ఆర్ మెడికల్ కాలేజీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ముందస్తు జాగ్రత్తలతో రొమ్ము కేన్సర్ నివారణ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి మహిళ తన వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి రోజూ ఒక్క క్షణం సమయం కేటాయిస్తే ఎన్నో ప్రమాదకరమైన వ్యాధుల నుండి బయటపడి ఆనందకరమైన జీవితాన్ని గడిపే అవకాశముందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్ రెడ్డి, ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ సూచించారు. ప్రధానంగా రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా సులభంగా గుర్తించవచ్చునన్నారు. రొమ్ము కేన్సర్ అవగాహన మాస కార్యక్రమంలో భాగంగా అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో మహిళలకు ప్రత్యేకంగా రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్, ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు. డాక్టర్ జి.వి.వి. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ హరిత, డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ ఈ అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ప్రధానంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో " చెక్ - ఓలేట్ " (చాక్లెట్) పేరుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అపోలో హాస్పిటల్స్ సంస్థ క్యాన్సర్ నివారణ చర్యల్లో భాగంగా మహిళలకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు.



నవంబర్ 1,2 తేదీల్లో

రజక వృత్తిదారులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని జక్కా వెంకయ్య భవనంలో నవంబరు 1,2 తేదీల్లో రెండు రోజుల పాటు రజక వృత్తిదారులకు రాష్ట్ర స్థాయి చైతన్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పెన్నా నది ప్రాంతంలో రజకవృత్తిదారులను కలిసి నగరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ చైతన్య శిక్షణా తరగతులకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి రేకులగుంట అంకయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడూరు వెంకటక్రిష్టయ్య మాట్లాడారు. టిడిపి -కూటమి ప్రభుత్వం రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చైతన్య తరగతులకు అధిక సంఖ్యలో రజక వృత్తిదారులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

శ్రీనివాసులకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ఖజానా కార్యాలయంలో కొత్త డిటి అండ్ ఎఒ (ఎఫ్ఏసి)గా బి.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి సిబ్బంది అభినందనలు తెలిపారు.బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలో ఖజానా విభాగం కీలకమైన పాత్ర పోషిస్తుందని, ఖజానా సిబ్బంది అందరి సమన్వయంతో, ప్రజా నిధుల పారదర్శక వినియోగం, సమయపాలన, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణ చేస్తూ ట్రజరీ సేవలను మరింత చేరువ చేస్తామన్నారు.

సుబ్బానాయుడుకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, యువ నాయకుడు మాలేపాటి భానుచందర్ దశదినకర్మ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, మాలేపాటి సుబ్బానాయుడు,భానుచందర్ చిత్రపటములకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ సమాజ సేవ పట్ల అంకితభావంతో జీవితాన్ని గడిపిన మాలేపాటి సుబ్బానాయుడు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తారు. ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం, అని తెలిపారు.వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, సుబ్బా నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రైతులను ఆదుకోవాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు :మొంథా తుపాన్ కారణంగా కందుకూరు నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

'రాళ్లపాడు'కు జలకళ..!

ప్రజాశక్తి - లింగసముద్రం:రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం 19.9 అడుగులకు చేరినట్లు వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి 800 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోనికి వస్తుందని తెలిపారు. ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం తగ్గడంతో గేట్లు కూడా దించడం జరిగిందని చెప్పారు. ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యంతో నీటిని నింపుతామని తెలిపారు. ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామన్నారు.

బ్రిడ్జిపై మరమ్మతులు

ప్రజాశక్తి - లింగసముద్రం : భారీ వర్షాలకు పెద్దపవని సమీపంలోనే ఉప్పుటేరు ఉధతంగా ప్రవహించడంతో బ్రిడ్జి పైన నిర్మించిన కాంక్రీట్ కొట్టుకుపోవడంతో బ్రిడ్జిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతోటిడిపి నాయకులు ఈ విషయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దష్టికి తీసుకువెళ్లగా వెంటనే బ్రిడ్జి మీద ఉన్న గుంతలను పూడ్చాలని చెప్పారు. నాయకులు షేక్ రఫీ,ధనుము మధు, పెద్దపవని జనసేన పార్టీ అధ్యక్షులు మలిశెట్టి మనోహర్,కరిముల్లా ట్రాక్టర్లతో మట్టి తీసుకువచ్చి గుంతలను పూడ్చారు



నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఉదయగిరి : జాతీయ పోలీస్ సంస్మరణ ఐక్యత దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటుచేసే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని సిఐ వెంకట్రావు గురువారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంను జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, కావలి ఎస్‌డిపిఒ శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయగిరి కలిగిరి సర్కిల్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరంలో రక్తదాతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఖాదర్‌పూర్‌లో డిప్యూటీ ఎంపిడిఒ శివరామిరెడ్డి పంచాయతీ సర్పంచ్ అన్నపరెడ్డి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను గ్రీన్ అంబాసిడర్లు తొలగించారు. దోమలకు నిలయంగా ఉన్న మురుగు నీటిని తొలగించారు. దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామం అంతా బ్లీచింగ్ చల్లారు. పరిస్థితి పనుల్లో పంచాయతీ కార్యదర్శి ఎలివి ప్రసాద్ పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు ప్రభుత్వం భరోసా..



ప్రజాశక్తి-ఉదయగిరి : మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వం భరోసాను తుపాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నిత్యావసర సరుకులను తహశీల్దార్ ఎల్.రామ్మోహన్, టిడిపి మండల అధ్యక్షులు చింతలబోయిన బయన్న మండల నాయకత్వంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, రైతుసంఘం నాయకులు కాకు వెంకయ్య, మండల టిడిపి నాయకులు దుగ్గినబోయిన వెంకటరమణయ్య, విఆర్‌ఒలు చెన్న కృష్ణయ్య, మాలకొండయ్య, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీల ప్రజారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం దారుణంగా దెబ్బతీస్తుందని వైసిపి నాయకులు మండిపడ్డారు. గురువారం స్థానిక అరుంధతీయవాడలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దస్తగిరి అహ్మద్, ఎంఎస్ సలీం, షేక్ షంషేర్, మట్ట హరి, గోగుల రామయ్య, వెంకటేశ్వర్లు, బెజవాడ నానాజీ, నాగిళ్ల గోవిందు, గడ్డం ఏడుకొండలు, కాలనీ యువత, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు యూరియా విషయంలో ఎటువంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదని సహాయ వ్యవసాయ సంచాలకులు జి.అనిత అన్నారు. మండలంలోని పాటూరు గ్రామంలో ఉన్న రైతుసేవా కేంద్రంలో గురువారం ఆ ప్రాంత రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాటూరు రైతు సేవా కేంద్రంలో –టన్నుల యూరియా ఉందని, అదే విధంగా చెర్లోపాలెం రైతు సేవా కేంద్రంలో 18 టన్నులు, పడుగుపాడు సహకార సొసైటీ 20 టన్నుల యూరియా స్టాక్ సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి.రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభ, రైతులున్నారు.

వివాహ వేడుకల్లో ఎంఎల్ఎ కాకర్ల

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో జరిగిన కేతినేని సాంబశివరావు – సుగుణ దంపతుల కుమార్తె తేజస్వి వివాహ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన గంధపు నలుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్ వధువు తేజస్విని స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధువుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు నిండాలని, దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, స్నేహితులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

టిడిపి నేత కుమారుడి మృతిపై సానుభూతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు షేక్ కాజా రహమతుల్లా (చిన్న) కుమారుడు షేక్ అబ్దుల్ లతీఫ్ అతిచిన్న వయసులో అకాల మరణం చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులను, బంధువులను మిక్కిలి కలచివేసింది. ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేసిన కోవూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

పోటీలకు విద్యార్థినుల ఎంపిక

ప్రజాశక్తి-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో జరుగనున్న వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ముత్తుకూరు, కృష్ణపట్నం జెడ్పి ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు ఎంఇఒలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి పోటీలు నిర్వహించగా ఆరుగురు పోటీపడి చివరకు ముగ్గురు విద్యార్థినులు నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలకు కృష్ణపట్నం హైస్కూల్‌కు చెందిన కె.మహేశ్వరి, కే.పూజిత, ముత్తుకూరు జెడ్పి హైస్కూల్ నుండి ఎంజాష్మి ఎంపికవగా ఉపాధ్యాయులు అభినందించారు.

గోడౌన్లలో ఆర్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న సివిల్ సప్లయిస్ గోదాములను గురువారం నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోష్ అనూష నిశిత పరిశీలన చేపట్టారు. ఈ గోదాములో తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం, చక్కెర, కందిపప్పు, ఎర్రగడ్డ నాణ్యతను ఆమె నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడ్డ ప్రజలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని ఈ నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె గోదామ ఇన్‌ఛార్జి, సివిల్ సప్లయిస్ డీటీ బాలకోటమ్మ ద్వారా పలు విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్ ఉన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : తుపాను నేపథ్యంలో భారీ వర్షాలు మూలంగా డ్రైనేజీ అస్తవ్యస్తం కాకుండా చర్యలు తీసుకుంటూ అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుపరిచే పనులు గ్రామపంచాయతీల్లో చేస్తున్నట్లు జిల్లా డి.ఎల్.డి.ఒ. వసుమతి అన్నారు. గురువారం తాళ్లపూడి, మామిడిపూడి గ్రామపంచాయతీల్లో అధికారులు చేపట్టిన పారిశుధ్యం, క్లోరినేషన్ పనులను డిఎల్‌డిఒ తనిఖీ చేశారు. అన్ని వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు. పంచాయతీ కార్యదర్శులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ నాగమణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులు తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపిడిఒ వెంకటసుబ్బారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పెమ్మారెడ్డిపాలెం, మిక్కిలంపేట, తాటాకుల దిన్నె, బొంతలపాలెం, వడ్డిపాలెం, పాతవంగల్లు తదితర పంచాయతీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మురికి కాలువలలో పూడికలు తీయడం పూర్తి చేయవలసిందిగా అందరు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేయవలసిన కూడా ఎఎన్ఎంలను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపిడిఒ మురళి, పాత వంగల్లు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రయివేట్ బస్సులు తనిఖీ



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో హైదరాబాదుకు వెళ్లే ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులను ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ "ఎం.వి.ఐ" రాములు గురువారం దొరసానమ్మ తోటలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సు యాజమాన్యం బస్సు నిర్వాహకులకు, పలు సలహాలు సూచనలు చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలని అలాగే బస్సులను ఎప్పటికప్పుడు ఎలాంటి సాంకేతిక లోపాలకు గురి కాకుండా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. అలా కాదని వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేస్తామన్నారు. అలాగే 2019 ఏప్రిల్ లోపు ప్రతి బండికి ఫైర్ డిటెక్షన్, అలారమును తప్పకుండా ఉండాలని సూచించారు. అలాగే 1/10/2023 నుండి బస్సు ఇంజన్‌కే కాకుండా లోపల ఉండే కంపార్ట్మెంట్లకు కూడా ఫైర్ డిటెక్షన్, అలారములు ఉండాలని తెలియజేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

నెల్లూరు మండలంలో మొంథా తుపాను వల్ల పనులు కోల్పోయిన పేదవాళ్లందరికీ బియ్యం నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం చేయాలని సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ కోరింది. ఈ మేరకు గురువారం కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా సెక్రెటేరియెట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలంలో గత ఐదు రోజులుగా మొన్తా తుపాను వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని పేద ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రాలేని పరిస్థితి వచ్చిందని, అనేక ఇళ్లలోకి నీళ్లు వచ్చి పనులు కోల్పోయారని ఇంకో 20 రోజులు కూడా పనులు లేని పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కొంతమంది నిరాశ్రయులు కందమూరు పొట్టేపాళెం గ్రామాలలో ఇప్పటికీ పునరావాస కేంద్రాలలో ఉన్నారని తెలిపారు. వీరందరికీ 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థికసాయాన్ని అందించాలని కోరారు. నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు ఉచితంగా విత్తనాలు వడ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమ్మరాజు, మంగళ పుల్లయ్య, సిపిఎం నెల్లూరు రూరల్ మండలం కమిటీ సభ్యులు అట్లా అనిల్, పాదర్తి మస్తానయ్య, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి వెంకయ్య, వ్యకాసం నాయకులు శ్రీపతి వెంకయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, రాపూరు రమేష్, బట్ట. పెద్దబ్బయ్య, గండవరపు విజయ్, తదితరులున్నారు.

కావలి ఎంఎల్ఎకు చేదు అనుభవం..

- మాలేపాటి వర్గీయులు అడ్డుకోవడంతో వెనుదిరిగిన కావ్య కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-దగదర్తి



ఎంఎల్ఎ కారును ముట్టడించిన దృశ్యం

కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డికి సొంత నియోజకవర్గంలోనే చేదు అనుభవం ఎదురైంది. రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, వారి సోదరుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి రవీంద్ర నాయుడు తనయుడు భానుచందర్ ఉత్తర క్రియలు హాజరయ్యేందుకు గురువారం ఎంఎల్ఎ కృష్ణారెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కలిసి దగదర్తిలోని వారి నివాసం వద్దకు చేరుకున్నారు. ఎంఎల్ఎ కారులో నుంచి దిగుతున్నాడని తెలుసుకున్న మాలేపాటి అభిమానులు ఒక్కసారిగా కారును చుట్టుముట్టి డౌన్‌డౌన్ ఎంఎల్ఎ అంటూ నినాదాలు చేసి కారును ముందుకు కదలనియకుండా అడ్డుకున్నారు. అక్కడే ఉన్న ఎంఎల్‌సి బీద రవిచంద్ర పోలీసులతో కలిసి నిలువరిం చాలని ప్రయత్నం చేసిన వారు ఆగ్రహంతో కుర్చీలతో కారుపైకి దాడి చేసేందుకు ప్రయత్నించారు. తమ అభిమాన నాయకుడిని ఇబ్బం దులకు గురిచేసి మానసికంగా క్షోభ పెట్టి చనిపోయేందుకు కారణమైన ఎంఎల్ఎ ఎలా వస్తాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాలేపాటి వర్గీయులు మధ్య కాసేపు తోపులాట జరిగింది. టిడిపి కార్యకర్తను బీద రవిచంద్ర నిలువరించే ప్రయత్నంలో పక్కకు నెట్టివేశాడు. అయినా ఆగ్రహంతో ఉన్న వారు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్, ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కూడా కారులో నుంచి రానివ్వలేదు. దాంతో పోలీసుల సాయంతో ఎంఎల్ఎను కారులోనే అక్కడి నుంచి పంపించేశారు.



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు అధికారులు

బాధితులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మొంథా తుపాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశానుసారం నిత్యావసర సరుకులను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ఉన్న 25 కుటుంబాలలోని 65 మందికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, చక్కెర, నూనె, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలు ఒక్కో కేజీ చొప్పున ప్రతి కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ గ్రామాలలో శివారు ప్రాంతాల్లో తుపాను వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలను పూరి పాకాలలో నివసిస్తున్న గిరిజనులను పునరావాస కేంద్రాలకు తీసుకొని వచ్చి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న మండల అధికారుల సేవలు మరువలేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముందస్తుగా తుపాను తీవ్రతను గుర్తించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పర్యటిస్తూ ఎక్కడ ఏ అవసరం వచ్చినా ఆ మండలాల్లో ఉండే నాయకులకు, అధికారులకు అలర్ట్ చేసి ప్రజలకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణారెడ్డి, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ ఆండ్రా నాగిరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి నాదెండ్ల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, ఆవుల అరుణమ్మ, నాయకులు తెల్లగొర్ల వెంకటయ్య, కొత్తులూరి మహాదేవ, గుర్రం కొండలరావు, గడ్డం పెద్దవెంగయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కావలి పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టాలని గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఫణి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపు లేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు దెబ్బతిని గుంటలు పడి డ్రెయినేజీ కాలువలు సక్రమంగా లేక, కొన్ని రోడ్లు మధ్యకు పగిలిపోయి రెండు భాగాలుగా విడిపోయి ఉన్నాయని వీటి వల్ల ప్రజలు ద్విచక్ర వాహనదారులు నిత్యం రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంవత్సరాల తరబడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా వర్షాలు కురిసినప్పుడు డ్రెయినేజీలు నిండి రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయని దాని వల్ల ప్రజలు తిరిగేందుకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల చుట్టూ నీళ్లు చుట్టుముడుతున్నాయన్నారు. దానివల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని రోడ్లు, డ్రెయినేజీ సక్రమం గా లేనందునే ఈ పరిస్థితి ఉందని ముఖ్యంగా భూగర్భ డ్రెయినేజీ ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి రోడ్లు, డ్రైనేజీలకు నిర్మాణాలు చేపట్టి, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షుడు పి.తిరుపాలు, సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూదనరావు, మేడా వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు ఎం.రమణయ్య, మధు, పి.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

వర్షాలు కురిసినప్పుడల్లా మద్దూరుపాడు వద్దగల టిడ్కో కాలనీలో వరద నీరు చేరుతోందని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలియజేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టిడ్కో కాలనీ ముంపుకు గురవటంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దాంతో ప్రభుత్వం అందించిన నిత్యావసర వస్తువులను గురువారం కాలనీ వాసులకు మంత్రులు, పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆహారం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. అనంతరం ఎంఎల్ఎ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తుపాను సమయంలో కాలనీ వాసుల కష్టాలను తాను స్వయంగా చూశానని తెలిపారు. వెంటనే ఆహారం, తాగునీరు అందించినట్లు గుర్తు చేశారు. కొద్ది గంటల్లోనే విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరిస్తామని తెలిపారు. కాలనీలోని ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఎంతో ముందు చూపుతో సిఎం చంద్రబాబునాయుడు టిడ్కో అపార్ట్మెంట్లకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కాలనీలో మరో 1600 కుటుంబాలు గృహప్రవేశాలు చేయాల్సి ఉందన్నారు. కాలనీ వాసులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, చిన్న సమస్య వచ్చినా ఒక్కఫోన్‌కాల్ చేస్తేవెంటనే స్పందిస్తా మన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎండి ఫరూక్, ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారుమళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

వరి పంట పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మొంథా తుపాను వల్ల మండలంలో వరుసగా కురిసిన వర్షాల ప్రభావంతో పొలిరెడ్డిపల్లి, నాగరాజుపాడు, నెర్దనంపాడులో నేలకొరిగి, నీట తడచిన వరి పొలాలను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ లలిత శివ జ్యోతి, డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదగారు సీజన్లో ఏప్రిల్ 15 నుంచి మే 15 లోపల వరి నారు పోసుకొని పంటను సాగు చేసుకోవాలని, ఆలస్యంగా నారు పోసిన పొలాలు ప్రస్తుతం వెన్ను మీద ఉన్నాయని, అక్టోబర్ మాసంలో వర్షాల కారణంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వర్షానికి తడచిన కోత దశలో ఉన్న వరిలో లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేసుకుంటే గింజలు మొలకెత్తకుండా నివారించవచ్చన్నారు. నారు పోసుకోవటానికి ఆలస్యం అయినప్పుడు 90 రోజుల్లో సెప్టెంబర్ చివరికి త్వరగా కోతకు వచ్చే వేరే పంటలకు వెళ్ళాలని తెలియజేశారు.

ప్రత్యేక బస్సులు ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : కార్తీకమాసం సందర్భంగా ఆదివారం నవంబర్ 2వ తేదీన ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులుఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ డి.ఆది నారాయణ తెలిపారు. ఆదివారం ప్రముఖ శైవ క్షేత్రాలైన శ్రీశైలం,అరుణాచలం, పంచారామాలకు స్పెషల్ సర్వీసులు నడుపుతున్నామన్నారు. ఇతర వివరాలకు 7382925413 (విచారణ), 9493913989 (బస్‌స్టేషన్ మేనేజర్), 9966009395 (అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) లను సంప్రదించాలని ఆయన వివరించారు.

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : భారీ వర్షాలు తుపాను సోకిన ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రజలకు సీజన్లో వచ్చే వ్యాధులపై మరింత అవగాహన కల్పించేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా టీబీ, ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనూ, కోవూరు బిట్–1, బిట్–2లలో గురువారం ఆయన ఆకస్మిక పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, విజయ్ తదితరులున్నారు.

విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే..

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న ఎంఇఒ శ్రీనివాసులు

పాఠశాలకు వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి వెళ్లే వరకు విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే అని మండల విద్యాశాఖ అధికారి టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, నార్త్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ స్వయంగా హిందీ, ఇంగ్లీష్, గణిత విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్టాఫ్‌తో నిర్వహించిన సమావేశంలో సులభరీతిలో బోధనా పద్ధతులపై చర్చించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎస్.సలీం పాల్గొన్నారు.

వర్షపు నీటితో ఇబ్బందులు



ప్రజాశక్తి-బిట్రగుంట : తుపాన్ వల్ల గ్రామాలలో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం బోగోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుపాన్ వలన గ్రామాలలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో వర్షపు నీరు చేరడం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉందని, ప్రభుత్వాలు నాయకులు నిర్లక్ష్యంగా పట్టీ పట్టనట్లు ఉన్నారన్నారు. కనీసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తుపాను బాధితులకు రూ.3వేల సరుకులు ఇవ్వమన్నా.. ఇప్పటివరకు ఆ ఊసే లేదని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యానాది సామాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎన్‌జిఒ పొట్లూరు కీర్తి, స్థానిక నాయకులు ఆత్మకూరు మోహన్ రావు, ప్రసాద్, జెడ్డా వాసు, ఆత్మకూరి తేజ, తదితరులు పాల్గొన్నారు.

క్లోరినేషన్‌తో ట్యాంకులు శుభ్రం



ప్రజాశక్తి-ఉదయగిరి : సూపర్ క్లోరినేషన్‌తో ఒహెచ్ఆర్ఎస్, జిహెచ్ఆర్ఎస్ ట్యాంకులను సర్పంచ్ పామలూరు సామ్రాజ్యం, ఉపసర్పంచ్ షేక్.ముత్తుజా హుస్సేన్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి షేక్.కరీముల్లా ఆర్డబ్ల్యుఎస్ ఎఇ జగన్నాథం ఆధ్వర్యం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ క్లోరినేషన్‌లో భాగంగా ఉదయగిరి పంచాయతీలో అన్ని ఒహెచ్ఆర్ఎస్, జిహెచ్ఆర్ఎస్ ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రం చేశామన్నారు. అరుంధతీయపాలెం ఇందిరానగర్, కోళ్ల వీధి, గొల్లపాలెం దేవలాలగడ్డ షబ్బీర్ కాలనీ షబ్బీర్ కాలనీ, దిలార్ భాయ్ వీధి పలు వీధులలో సింథటిక్ ట్యాంకులలో బ్లీచింగ్ వేసి శుభ్రం చేశామన్నారు. దాంతో గ్రామ ప్రజలు దోమల నుండి అపరశుభ్రత వర్షపు నీటి నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఆలయాల ప్రతిష్ఠ మహోత్సవం

ప్రజాశక్తి-జలదంకి



మండలంలోని సోమరపాడు గ్రామంలో నవంబర్ 4 నుండి 7వ తేదీ వరకు నూతన ఆలయాల మహా ప్రతిష్ఠ మహోత్సవం జరగనుందని ఆ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చేవూరు జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి సర్పంచ్ చేవూరు సులోచనమ్మలు తెలియజేశారు. చేవూరు జనార్ధన్ రెడ్డి స్వీయ నిధులతో నిర్మించిన శ్రీ సోమనాథ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో వివిధ దేవతామూర్తులు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం జరగనుందని వారు తెలిపారు. త్రయాహ్నిక దీక్షతో జరిగే ఈ కార్యక్రమంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ సోమనాథ స్వామి, గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, చండీశ్వర, షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ, శ్రీ రాఘవేంద్ర స్వామివార్ల నూతన ఆలయాల ప్రారంభోత్సవంతో పాటు, శిలాధ్వజస్తంబ, హనుమ, నవగ్రహ, నందీశ్వర, సింహ, విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం జరగనుందన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం కార్తీక బహుళ విధియ నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల 15 నిమిషాల నుండి 10 గంటల20 నిమిషాలలోగా రోహిణి నక్షత్ర యుక్త ధనుర్ లగ్న పుష్కరాంశంలో ఆలయ నిర్మాణ కర్తలైన చేవూరు జనార్దన్ రెడ్డి, సులోచనల ఆధ్వర్యంలో నూతన ఆలయాల మహా ప్రతిష్ఠ మహోత్సవం జరగనుందని తెలియజేశారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో భక్తాదులందరూ పాల్గొనాలని వారు కోరారు. జలదంకి మండలంతో పాటు ఈ మండలానికి సమీపంలో ఉన్న గ్రామాలందరికీ ఈ మేరకు ఆహ్వానాలు పంపడం జరిగిందన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, ఎంఎల్ఎలు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంఎల్‌సిలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎంఎల్ఎలు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామరెడ్డి, ఏపి వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్.అబ్దుల్‌అజీజ్, జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నుబోయిన చంచలబాబు యాదవ్ తదితరులు విచ్చేయనున్నారని తెలియజేశారు.

మృతుల కుటుంబానికి అండ



ప్రజాశక్తి-కలిగిరి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్‌టివి విలేకరి కుటుంబానికి తోటి విలేకరులు రూ.25వేల సాయం అందజేసి అండగా నిలిచారు. ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆర్‌టివి విలేకరి గడ్డం పకిరయ్య పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన మూడేళ్ల చిన్నారిని పరామర్శించారు. పాపకు స్కూల్ చదువులకు అయ్యే ఖర్చులను భరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో విలేకర్లు రవీంద్ర రెడ్డి, ఎన్‌టివి మాధవ, ఎన్3టివి రాము, వైసిపి అధికార ప్రతినిధి యిర్మీయా, తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన పంట పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆచార్య ఎన్‌జి రంగా విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తల బృందం గురువారం చిలకలమర్రి, బొమ్మవరం, చాపురాళ్లపల్లి గ్రామాలలోని ఇటీవల కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం నెల్లూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పరమశివ, వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త నెల్లూరు డాక్టర్ వినీత, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మధుసూదన్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారిణి ఈ.శైలజకుమారి, వ్యవసాయ సహాయకులు ప్రశాంతి, మల్లికార్జున పాల్గొన్నారు.